



నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 19, మార్చి 2024

పేజీలు: 04




# ఇంతకు ఎవరాయన?



## విద్యార్థులంతా ఆయన వెంటే ఎందుకు ఉంటానంటున్నరు?

## గరువు.. వర్కర్ పాత్ర పోషిస్తున్న జాక్క రామస్వామి..

- క్రమశిక్షణకు మారుపేరు ఎస్సీ బాలుర వసతి గృహం
- విద్యార్థులకు ఆ హాస్టల్లో అన్ని తానై.. వంకేశ్వరంలో వసతి గృహం ఒకప్పుడు వెలవెల.. నేడు కళకళ
- చదివేది ప్రభుత్వ పాఠశాల.. ఉండేది వసతి గృహంలో..
- తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థులలంతా ఆయన వెంటనే..
- ఆయన నేర్పిన చదువువల్ల నేడు ఉన్నత పదవుల్లో ఉద్యోగాలు చేస్తున్నారు..
- విద్యార్థుల తల్లిదండ్రులంతా ఆ వైపే మొగ్గు..
- జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు గుర్తించడం లేదు?
- ఆయనతో పాటు మా పిల్లలు అక్కడే ఉంటారన్న విద్యార్థుల తల్లిదండ్రులు..

5 లో



### శ్రీరామనవమిని అంగరంగ వైభవంగా

# నిర్వహించాలి

- హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి

**పాలకుర్తి(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 18:**

మండల కేంద్రంలోని వల్మిడి గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని సోమవారం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ మిగతా 2లో..



### ప్రెస్‌క్లబ్‌లో దాహార్తి తీర్చడానికి

# ముందుకొచ్చిన అర్.భరత్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, మార్చ్ 17:**

వేసవికాలంలో దృష్టిలో పెట్టుకొని అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఫోకస్ ఛానల్ రిపోర్టర్ ఆర్. భరత్ ముందుకు రావడం పట్ల ప్రెస్ క్లబ్ నాయకులు హర్షం ప్రకటిం చారు. వేసవికాలంలో దాహార్తిని తీర్చాలని సంకల్పంతో ముందు కొచ్చిన భరత్ ను ప్రెస్ క్లబ్ నాయకులు మిగతా 2లో..



## ప్రెస్‌క్లబ్‌లో దాహార్తి తీర్చడానికి
# ముందుకొచ్చిన అర్.భరత్



(మొదటిపేజీ తరువాయి..)

ప్రశంసించారు. మూడు నెలపాటు మినరల్ వాటర్ ను ప్రెస్ క్లబ్ లో అందించడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు కాలంలో మరెన్నో చేపట్టాలని జర్నలిస్టుల సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాములు నాయక్, శ్రీనివాసులు, లక్ష్మీపతి, శ్రీధర్, కేల్ నారాయణలతో పాటు మరికొంతమంది పాల్గొన్నారు.



## శ్రీరామనవమిని అంగరంగ వైభవంగా
# నిర్వహించాలి



(మొదటిపేజీ తరువాయి..)

రెడ్డి సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులు తో మాట్లాడుతూ..రాబోయే శ్రీరామనవమి వేడుకల సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరపాలని గ్రామస్తులకు తెలిపారు.అనంతరం వారు ఆలయ ప్రాంగణమంతా కల్య తిరుగుతూ కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లపై గ్రామస్తులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల గ్రామాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.



# వంద శాతం ఆస్తి పన్ను వసులే లక్ష్యం

- పేరుకుపోయిన టాక్స్ లు వసూలు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడమే ధ్యేయం
- ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించిన అధికారులు
- రాయితీ ప్రకటనతో వసూల్ పై ఆశలు పెట్టుకున్న ప్రభుత్వం
- వినూత్న తరహాలో డప్పులతో వసూలు
- సీజ్ చేసిన అధికారులు
- మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్







**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 18:** మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరైన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. సోమవారం తోరూర్ పట్టణంలోని పేరుకుపోయిన బకాయి వసూళ్లలో భాగంగా కొన్నింటిని సీజ్ చేశామని డప్పులతో వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023 24 సంవత్సరానికి గాను భారీగా పేరుకుపోయిన ఆస్తి పన్ను దారులకు నోటీసులు ఇచ్చి రెండు మూడు రోజులుగా సంబంధిత పేరుకుపోయిన బకాయిదారులకు మౌఖికంగా చెప్తున్నా కానీ ఇంతవరకు టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ఆస్తి పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టీ పైన 90% మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకొని పేరుకుపోయిన తమ ఆస్తి పన్నులను 90 శాతం మినయింపుతో సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలన్నారు అలాగే పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి,హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు దేవేందర్, పట్టాభి,నవీన్,ఉపేంద్ర,బిల్ కలెక్టర్లు శంకర్, యాకయ్య,సిబ్బంది మురళి,చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ యజమానులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి: అదనపు కలెక్టర్ ఎం.నగేష్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**

జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, 127 "ఎ" సెక్షన్ ప్రకారం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు లోబడి పని చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఏఆర్వో ఎం. నగేష్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఎన్నికల ప్రచార సామగ్రిని ముద్రించాలని ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఇతర మెటీరియల్ ముద్రించేటప్పుడు తప్పనిసరిగా ప్రింటర్, ప్రచురణ కర్త పేర్లు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్లు స్పష్టంగా పైన ముద్రించాలని చెప్పారు. జిల్లా లోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణ చేపట్టే ముందు నిర్దేశించిన ప్రోఫార్మాలో సెక్షన్ 127 ఏ (2) ప్రకారం ప్రచురణకర్త నుంచి డిక్లరేషన్ పొందాలన్నారు. ఎక్కడైనా నిబంధనలను ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, రక్షణ చట్టాలపై ఉపాధి కూలీలకు అవగాహన..

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** వనపర్తి జిల్లాలోని పానగల్ మండలం దావాజీ పల్లి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీలకు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పించినట్లు జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం. రాంబాబు తెలిపారు. మారుమూల గ్రామాల్లో బాల్య వివాహాలు చేయడం వల్ల గర్భస్రావం కావడం ఆర్థిక భద్రత కొరబడడం విద్య లేకపోవడం జన్యుపరంగా అసాధారణ పిల్లల జననాలను నివారించలేకపోవచ్చని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఆరోగ్యం పై శ్రద్ధ వహించి మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు వహించాలని పిల్లలను మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంచాలని మహిళలు అత్యవసర సమయం కోసం 1098, 112, 181, 100 నంబర్లను ఆశ్రయించవచ్చని సూచించారు. అనంతరం పిల్లల రక్షణకు ఉపాధి హామీ కూలీల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది నరేందర్ చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రాజేష్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే





**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ అమీనా మసీద్ నందు కౌన్సిలర్ జావిద్ ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు అందరూ ఈ రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతంగా



పూర్తిచేసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఇలాంటి పవిత్రమైన రంజాన్ మాసాన ఇలా మీతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని మిల్స్ పై చర్యలు తీసుకుంటాం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 18 :** మిర్యాలగూడ రైస్ మిల్స్ ఓనర్స్ తో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడలో ఉన్న ప్రతీ రైస్ మిల్స్ లో ధాన్యం కొనుగోలు చేయాలి, కేవలం కొన్ని మిల్స్ మాత్రమే కొనుగోలు చేయడం వలన రైతులు లైన్ లలో వెయిటింగ్ చేస్తూ చాలా ఇబ్బంది పడుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయాలని మిల్స్ పై చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా వర్షాలు సరిగా లేక చెరువులు, బోర్లు ఎండిపోయి పంటకి సరైన నీరు అందక రైతులు చాలా నష్ట పోయారు కావున వారికి ధర విషయంలో కూడా రైతులకు లాభం చేకూరేలా చేయాలని అన్నారు.



# మాదిగలను విస్మరిస్తున్న పార్టీలను భూస్థాపితం చేస్తాం

**కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో ప్రధాన పార్టీల నేతలు మాదిగలకే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి**

**లేనిపక్షంలో మాదిగల సత్తా ఏంటో చూపిస్తాం**

**త్వరలో మాదిగ సంఘాల నాయకులతో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం**

**ఐదు దశబ్దాలుగా మాదిగను విస్మరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్తాం**



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ సికింద్రాబాద్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎమ్మెల్యేల టికెట్ ఇవ్వాలని, మాదిగ సంఘాల నేతలు వివిధ రాజకీయ పార్టీల నేతలకు డిమాండ్ చేశారు. డైమండ్ పాయింట్లు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో, ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఇటిక శ్రీ కిషన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అజిత్ కళ్యాణ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఇటిక గోపి మాదిగలు మీడియాతో మాట్లాడుతూ... గత 5 దశబ్దాలుగా ఏ ఎన్నికలలో కూడా మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని, వివిధ రాజకీయ పార్టీల నాయకులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. దేశంలో రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగ కులానికి అవకాశాలు రాకుండా వివిధ రాజకీయ పార్టీలు నాయకులు కుట్రలు చేస్తున్నారని, కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉప్ప ఎన్నిక సందర్భంగా ప్రధాన పార్టీల నాయకులు మాదిగ సామాజికవర్గనికి చెందిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనాభా తమాషా ప్రకారం చూడకుండా, మాదిగలకు ఒకటే కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చి మరోసారి అవమానించిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మాదిగలకు ఈసారి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని పార్టీలను భూస్థాపితం చేస్తామని, ఏ పార్టీ అయితే మాదిగలకు ప్రాధాన్యత ఇస్తదో ఆ పార్టీకి మాదిగల మద్దతు ఉంటుందని వారు తెలిపారు. త్వరలో అన్ని మాదిగ సంఘాల నాయకులతో కలిసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రొట్టెల సునీల్ మాదిగ, కంపెల్లి శ్రీకాంత్ మాదిగ, శివ మాదిగ, మురళీ మాదిగ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాస్మ నాగర్కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా వల్లపునేని శ్రీనివాస్ గౌడ్**

**- ప్రధాన కార్యదర్శి ఎడమ హలరాజు యాదవ్**





**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ మర్చి 18 :** నాగర్ కర్నూల్ పట్టణంలో ఆదివారం రోజు ట్రాస్మ రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షతన నిర్వహించిన నిర్వహించే ప్రైవేటు పాఠశాల యజమానులు జనరల్ బాడీ మీటింగ్ లో నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా వల్లభనేని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎడమ హలరాజు, కోశాధికారిగా ఈ వెంకటేశు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఎన్నిక ఎలక్షన్ రిటర్నింగ్ అధికారిగా మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు అదేవిధంగా నాగర్కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లాల్లో వివిధ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# సేవాలాల్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ మార్చి18 :** అచ్చంపేట నియోజకవర్గం లో గత నెల 18న సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ నిర్వహించిన సమావేశంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గిరిజనుల ఆరాధ దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణాన్ని కోసం మంజూరు అయిన 20 లక్షల ప్రొసీడింగ్ కాపీని గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లచ్చు నాయక్,ప్రధాన కార్యదర్శి దగ్న నాయక్ గిరిజన, ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, అచ్చంపేట మండల జడ్పీటిసి మంత్రి నాయక్, గిరిజన సేవా సంఘం కార్యనిర్వాహణ అధ్యక్షులు శత్రు నాయక్, కోశాధికారి నాగనాయక్, ప్రచార కార్యదర్శి, భారత రాథోడ్,ఉపాధ్యాయ సంఘం నాయకులు రవి నాయక్, గిరిజన యువజన విభాగ అధ్యక్షులు నరసింహ నాయక్, వారిని అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ముందు భవిష్యత్తులో సేవాలాల్ మహారాజ్ తో పాటు మై రమ్మ దేవస్థానానికి నిర్మాణానికి కూడా ప్రభుత్వం నుండి ఆర్థికంగా బడ్జెట్ వచ్చే విధంగా నల్లమల్ల ముద్దుబిడ్డ మన ప్రాంత వాసి అయిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు మైరమ్మ దేవస్థానాలు నిర్మాణానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అంది విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిజన సేవా సంఘం తరపున ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు

**తొర్రూర్ డిఏస్పీ వి సురేష్**



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 18:** సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా మండల పరిధిలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలన్నిటి వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తొర్రూర్ డిఎస్పి వి.సురేష్ తెలిపారు.. ఈ సందర్భంగా వారు అన్ని సెంటర్ల వద్దకు వెళ్లి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం పోలీస్ సిబ్బందికి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించెందుకు తగు సూచనలు చేసిన ఆనంతరం వారు సెయింట్ పాల్ స్కూల్ లోపలికి వెళ్తూ తన మొబైల్ ను అక్కడ విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్ తో ఎవరు వెళ్లవద్దని పరీక్షలు రాసే విద్యార్థులు ఐదు నిమిషాలు లేట్ అయిన కూడా స్నేహపూర్వకంగా మెదిలి వారిని లోపలికి పంపించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే.జగదీష్, సెకండ్ ఎస్ఐ రాంజీ నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# బిజెపిలో చేరిన కాశీంనగర్ యువకులు




**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు నారాయణ**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)** వనపర్తి మండలం కాశీం నగర్ కు చెందిన పలువురు యువకులు, సోమవారం బిజెపిలో చేరారు. బిజెపి మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ దేవేందర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాగరాజు శివ ల ఆధ్వర్యంలో పలువురు యువకులు బిజెపి జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు డి. నారాయణ వారికి కండువాలు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. దేశంలో ఈ పర్యాయం బిజెపికి 400 సీట్లు దాటడమే లక్ష్యంగా బిజెపి అగ్ర నేతలు పనిచేస్తున్నారని అందుకు సంఘీభావంగా ప్రతి ఒక్కరూ కష్టపడి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హరికృష్ణ వెంకటేష్ సత్యం వెంకటేష్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు అసెంబ్లీ ఇన్చార్జి శ్రీనివాసులు గౌడ్ మండల అధ్యక్షులు సంద వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు మాజీ సర్పంచ్ బీచుపల్లి నాయుడు ఎద్దుల అశోక్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేసిన ప్రిన్సిపల్ సునీత**



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో నాలుగు గదులలో 300 మంది డిగ్రీ విద్యార్థులతో కళాశాల నడుపుతున్నామని గత ప్రభుత్వంలోనే డిగ్రీ కళాశాల మంజూరు అయింది స్థలం లేకపోవడంతో పెండింగ్ లో ఉంది కొత్తగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు ఉప్పల్ భాగాయత్ లో ప్రభుత్వ స్థలం ఆరు ఎకరాల స్థలంతో పాటు బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని వారు కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఉప్పల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు తప్పకుండా ఏర్పాటు చేస్తామని మంజూరైన కళాశాలను విద్యాశాఖ మంత్రితో మాట్లాడి త్వరలోనే కళాశాల నిర్మాణం జరిగేలా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ తిరుపతి ప్రిన్సిపాల్ సునీత, మరియు హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, సురం శంకర్, కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములను కాపాడండి

**హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్**



**నేటి ఫోకస్ న్యూస్, హబ్సిగూడ:** హబ్సిగూడ పరిధిలోని వీధి నెంబర్ 8 ఎస్ ఆర్ అపార్ట్మెంట్ వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ కొద్ది రోజులుగా ఆరోపిస్తున్నారు ఈ విషయాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో సోమవారం కార్పొరేటర్ డిసి ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిసిని కోరామని వారు దీనికి సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు

# కంటోన్మెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ గజ్జల నాగేష్ కే కేటాయించాలి

**తెలంగాణ ఉద్యమకారులు కేసీఆర్కు విజ్ఞప్తి**




**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** మలిదశ ఉద్యమకారుడు, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేష్ కు కంటోన్మెంట్ బిఆర్ఎస్ పార్టీ నుండి, ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారులు కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గ ఎనిమిదో వార్డు బొల్లారంలోని తెలంగాణ ఉద్యమకారులు సమావేశాన్ని వారు ఏర్పాటు చేశారు. మొదటగా తోట ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ ఉద్యమకారులు మీడియాతో మాట్లాడుతూ...

కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో కంటోన్మెంట్ ఉద్యమ నాయకుడు అయిన గజ్జెల నాగేష్ కు కంటోన్మెంట్ ఎంఎల్ఏ టికెట్ కేటాయించాలని తీర్మానించారు. అనునిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడైన గజ్జెల నాగేష్ కే ఎంఎల్ఏ టికెట్ కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను, మాజీ మంత్రి హరీష్ రావు, తలసాని శ్రీనివాస యాదవ్ లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగ రవీంద్ర గుప్తా, ప్రభు గుప్తా, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ మీనా భాస్కర్, మురళి యాదవ్, అరుణ్ యాదవ్, రాజు సింగ్, జంగిలి రాజు, సత్యనారాయణ గాడ్, రావుల సతీష్, శ్యామ్, మహిళలు దయమనీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంతకు ఎవరాయన?









**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (ఫోకస్ న్యూస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చి 17:**

ఇంతకీ ఎవరు ఆయన, విద్యార్థులంతా ఆయన వెంటే ఎందుకు ఉంటానంటున్నారు. విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనపై అంత ప్రేమ అనురాగాలు ఎందుకు చూపిస్తున్నారు....? నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ప్రజల మండలం వంకేశ్వరం ఎస్సీ బాలుర వసతి గృహం తెలంగాణ నలుమూలల నుండి విద్యార్థులు మక్కువ చూపడానికి కారణం ఏంటని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఆ వసతి గృహానికి రావడానికి కారణం ఏంటి? అసలు ఆయన ఏ ఉద్యోగం చేస్తున్నాడు, ఆయన పని ఏంటి, చేసేది ఏంటి, ఎందుకు విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు మక్కువ చూపిస్తున్నార విషయాన్ని తెలుసుకుందాం.

## ఆ ఎస్సి హాస్టల్లో ఔట్సోర్సింగ్‌గా వర్కర్.. ఖాళీ టైంలో విద్యార్థులకు గురుబాధ్యత..

పదర మండలం వంకేశ్వరం గ్రామంలోని ఎస్సి బాలుర వసతి గృహం లో ఔట్సోర్సింగ్ ఉద్యోగి వర్కర్‌గా పనిచేస్తున్న జక్కా రామస్వామి ఉన్న పదవి బాధ్యత అనుకోకుండా చదువుకున్న పిల్లలకు విద్యాబుద్ధులతో మంచి ప్రయోజకులుగా తీసుకురావాలని సంకల్పంతో రామస్వామి గురు బాధ్యతలు తన భుజస్కందాల మీద వేసుకొని విద్యార్థులకు ఏదో ఒకటి చేయాలని సంకల్పంతో హాస్టల్లో చదువుతున్న విద్యార్థులను ఉన్నత స్థాయి వరకు ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్నరు.

## క్రమశిక్షణకు మారుపేరు ఎస్సీ హాస్టల్ వసతి గృహం..

గతంలో ఇది హాస్టల్లో విద్యాబాలసులు కొనసాగించిన విద్యార్థులు రోజురోజుకు విద్యార్థుల శాతం పడిపోవడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితం రామస్వామి వర్కర్ వంకేశ్వరం గ్రామం హాస్టల్ కు రావడంతో తనతో పాటు విద్యార్థులు ఆయనతో పాటు రావడం జరిగింది. గతంలో జడ్చర్ల పట్టణ ప్రాంతంలో హాస్టల్లో ఔట్సోర్సింగ్ గా విధులు నిర్వహిస్తూ, విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి చదువులు అందించేవారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాలలో ఉన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఎన్నో ఉన్నాయి..

## అయినా మేము ఆ సారు వింటే నడుస్తాం..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేరుగాంచిన కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలలు ఉన్న వాటిపై విద్యార్థులు మొగ్గు చూపకుండా ఆ సారు అడుగుజాడల్లో నడుస్తామంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది విద్యార్థులు ముందుకొచ్చి ఆయన దగ్గరనే విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రస్తుతం ములుగు, భద్రాచలం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలతో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి దూర ప్రాంతాల కు చెందిన విద్యార్థులు వంకేశ్వరం గ్రామంలోని ఓ మారుమూల గ్రామమైన ఎస్సీ వసతి గృహంలో ఉంటూ అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంతూన్నరు. తధానంతరం వసతి గృహానికి చేరుకున్న విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు మంచి క్రమశిక్షణ అవలంబన, ఇంగ్లీషులో గాడాలంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆ వర్కర్ రామస్వామి గురు బాధ్యతలు చేపట్టి అన్నీ తానై చూసుకుంటూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా ఎదగాలనే ఉద్దేశంతో విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు.

## రామస్వామి ఔట్సోర్సింగ్‌గా వర్కర్ పనిచేస్తూ..

అమ్రాబాద్ మండలం మారుమూల గ్రామంలో జన్మించిన రామస్వామి పిజి, ఎమ్మెస్ డబ్ల్యూ ఉత్తీర్ణత పొందిన ఎలాంటి మొహమాటం లేకుండా జీవనోపాధి కోసం తన భార్య పిల్లలను పోషించుకోవడానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా జడ్చర్ల పట్టణంలో ఎస్సీ వసతి హాస్టల్లో 2006 నుండి పనిచేస్తున్నాడు. ఆనాటి నుండి నేటి వరకు వర్కర్లు బాధ్యతలు కొనసాగిస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని దృఢ సంకల్పంతో రామస్వామి అంతటితో ఊరుకోకుండా ఉదయం సాయంత్రం వేళలో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి ప్రయోజకులుగా ఎదగాలని దృఢ సంకల్పంతో తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు పంచుతూ ముందుకు వెళుతున్నాడు. జడ్చర్ల పట్టణం నుండి గత రెండు సంవత్సరాల క్రితం వంకేశ్వరం గ్రామం ఎస్సీ బాలుర వసతిగృహానికి సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు రావడం జరిగిందని రామస్వామి తెలిపారు. ఆయనతోపాటు తోటి సహచరుల విద్యార్థుల సలహాలు సూచనల మేరకు ఉంటే రామస్వామి సారు తోనే ఉండాలే అని సంకల్పంతో విద్యార్థులు 70 మందికి పైగా తనతో పాటు వచ్చారు.

## నాడు వెలవెల.. నేడు కళకళ..

ఎస్సీ బాలుర హాస్టల్ వంకేశ్వరం గ్రామం విద్యార్థులు లేక నాడు వేలవేలతో ఉండేదని గ్రామస్తులు తెలిపారు. రామస్వామి రావడం పట్ల విద్యార్థులతో వసతి గృహం కళకళలాడుతుందని గ్రామస్తులు అంటున్నారు.

## మా పిల్లలకు జ్ఞానంతో పాటు కడుపునిండా తిండి..

ఎస్సీ వసతి గృహంలో ఉంటున్న మా పిల్లలు ఏలకు కడుపునిండా మూడు పూటల తింటూ ఆరోగ్యంతో పాటు మంచి క్రమశిక్షణ, జ్ఞానం పెంపొందించుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో రామస్వామి వర్కర్ ను గురువుగా సంబోధిస్తు ప్రశంసిస్తున్నారు. అందుకు సంబంధిత వార్డెన్ సరస్వతి పిల్లల బాగోగుల కోసం మెనూ ప్రకారం మూడు పూటల భోజనం పెడుతూ ముందుకు వెళుతుండడం పట్ల పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వెల్లుబుచ్చుతున్నారు.




## విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న సంబంధిత అధికారులు ఎందుకు దృష్టి పెట్టడం లేదు?

ఎస్సీ బాలుర వసతి గృహంలో 120 మంది విద్యార్థులు ఉన్నారు. రామస్వామి ఇక్కడికి రావడంతో ఆయనతోపాటు 185 మంది విద్యార్థులు రావడం జరిగింది. ఆ వసతి గృహంలో అకాంటేషన్ లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులు వెలిగి వెళ్లిపోయారు. మారుమూల గ్రామంలో ఉన్న వసతి గృహం వైపు సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేపట్టక్కన.....? అందులో జక్క రామస్వామి వర్కర్‌గా పనిచేస్తూ ఖాళీ టైంలో గురు బాధ్యతలు చేపడుతూ ఎంతోమందికి ఉన్నత పదవిలో తీసుకెళ్లిన రామస్వామిని అధికారులు గుర్తించడంలో విఫలమ....? అనేది విద్యార్థుల తల్లిదండ్రులు, మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి వారిని ప్రభుత్వాలు సంబంధిత అధికారులు గుర్తించి రామస్వామిని ముందు వరుసలో ఉంచే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.









# ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)

వనపర్తి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మార్చి, 16వ తేదీన కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు ఎన్నికల్లో చేయాల్సినవి, చేయకూడనివి ఏమిటి అనేదానిపై ప్రతినిధులకు అవగాహన కల్పించారు.

కొత్తగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టరాదని, ప్రచార కాన్వాయ్ లో 10 కార్లకంటే ఎక్కువ పెట్టడానికి వీలు లేదన్నారు. ప్రచారానికి సంబంధించి అన్ని అనుమతులు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, మీడియాలో ప్రచారానికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరి కమిటీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. స్టార్ క్యాంపెనర్లు వచ్చినప్పుడు నిబంధనలు ఏ విధంగా ఉంటాయో వివరించారు. ప్రచారానికి సంబంధించి వాడే వాహనాలు, టోపీ లు, బ్యానర్లు, కర పత్రాలు, ఫ్లెక్సీ లు, భోజనాలు ప్రతి దానికి రెట్ చార్ట్ ప్రకారం ఖర్చులు లెక్కించి పార్టీ, అభ్యర్థి ఎన్నికల ఖర్చులో జమ చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ అభ్యర్థి గరిష్టంగా 95 లక్షల వరకు ప్రచారానికి ఖర్చు చేసుకోవచ్చని తెలియజేశారు. లిక్కర్, డబ్బు పంపిణీ, ప్రలోభాలు వంటివి ఏ స్థాయిలో జరిగిన డేగ కండ్లతో పసుగట్టడానికి మా బృందాలు సిద్ధంగా ఉన్నాయి కాబట్టి అలాంటి పనులు చేయవద్దని తెలియజేశారు. కలెక్టరేట్ లో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారం, నిర్వహణ పై నిఘా పెట్టడం జరిగిందన్నారు.

ఏప్రిల్, 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే యువత ఓటరు జాబితాలో ఒరు నమోదు చేసుకోవడానికి 29 ఏప్రిల్, 2024 వరకు ఆకాశం ఉందని తెలిపారు. 85 సంవత్సరాల వయస్సు నిండిన సీనియర్ సిటిజన్లు, డివ్యాంగులు అందరికీ ఫారం 12డి ఇవ్వడం జరుగుతుందని వీరిలో ఎవరైనా తన ఇంటి నుంచే ఓటు వేయాలని అనుకునేవారు పూరించిన ఫారం 12 డి నీ ఏప్రిల్ 22వ తేదీ లోపల ఇవ్వాల్సి ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా అత్యవసర సేవలు అందించే డాక్టర్లు, సైనికులకు సైతం ఫారం 12డి ఇచ్చి వారికి ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించడం



జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, పోలీస్ లకు పోస్టల్ బ్యాలెట్ ఇచ్చి ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 296 , 11ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వనపర్తి జిల్లా మొత్తం లో 563 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ఫిర్యాదు చేయడానికి సి విజిల్ యాప్ అందుబాటులో ఉందని, ప్రజలు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఓటర్లు అందరికీ ఓటరు స్లీప్ లు ఇవ్వడం జరుగుతుందనీ వారి ఒరుకు సంబంధిన సమాచారం తెలుసుకోవాలనుకుంటే ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులు, వయో వృద్ధులు పోలింగ్ కేంద్రంలో వారికి ఏమైనా సేవలు కావాలనుకుంటే ముందుగానే సక్షం యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నైతికంగా జరిగే విధంగా తమ వంతు కృషి చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, వివిధ పార్టీల నుండి ప్రజాప్రతినిధులు బి.ఆర్.ఎస్. నుండి జమిల్, బి.జే.పి నుండి డి. ప్రవీణ్, బి. కుమార స్వామి, కాంగ్రెస్ నుండి వేణాచారి, సి.పి.యం నుండి యం.పరమేశ్వర చారి, టి.డి.పి నుండి కే. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం ఓడింది దౌర్జన్యం గెలిచింది!

**- ధర్మానికి దక్కని ఎంపీ పీఠం!**
**- నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరాయోని పాలయ్యింది!**
**- అనగారిన వర్గాల గుండెలు! మోయనంటున్నాయి**
**- బిఆర్ఎస్ జెండాలు!**
**- ఉద్యమ ధర్మానికి ఎంపీ టికెట్ ఇస్తే గెలిపించి వేస్తాం కేసిఆర్ నికు దండలు!**

నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ మార్చ్ 18

ధర్మం ఓడింది దౌర్జన్యం గెలిచింది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరాయోని పాలయ్యింది . 40 దశాబ్దాల ఉద్యమ కెరటానికి దక్కని ఆత్మగౌరవం అయినా సరే బి ఆర్ ఎస్ ను వీడని బహుజన బాంధవుడు ధర్మాత్ముడు ధర్మరాజు అని. దళిత సంఘాల నేతలు టిఆర్ఎస్ నాయ కులు ధర్మరాజును కొనియాడారు నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఇవ్వద్దని ధర్మరాజు ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నీ కోరారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు జెట్టి ధర్మరాజుకు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వాలని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బి అర్ ఎస్ నాయకులు కొత్తపల్లి అభిమన్యు నరిగే నరేందర్ ఆదిరాల వెంకటయ్య తదితరులు మాట్లాడారు ఉద్యమకారులైన మందకృష్ణ మాదిగను ప్రొఫెసర్ కాసింను జైలుకు పంపించి న చరిత్ర. కెసిఆర్ ది అన్నారు కెసిఆర్ హరీష్ రావు పిలుపుమేరకు ఎన్నో తెలంగాణ ఉద్యమాలు నిర్వహించిన ధర్మరాజును వదిలేసి కేసిఆర్. ఆర్ఎస్ ప్రవీణ్ కుమారుని టిఆర్ఎస్ పార్టీలోకి ఎందుకు చేర్చుకున్నారు ఎంపీ టికెట్ ఎందుకు ఇస్తున్నారు కేసిఆర్ తెలపాలని డిమాండ్ చేశారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నల్లమల్ల ముద్దుబిడ్డ ఉద్యమాల సూర్యుడు మదర్ తెరిసా ఉద్యమాలకు గర్భగుడి లాంటి ధర్మరాజుకు ఎందుకు ఎంపీ టికెట్ ఇవ్వడంలేదని ప్రశ్నించారు ఇప్పటికైనా కేసీఆర్ హరీష్ రావు స్పందించి జెట్టి ధర్మరాజు ఎంపీ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉద్యమ కారుల ఉసురు టిఆర్ఎస్ పార్టీకి ముట్టి ఒక్క ఎంపీ స్థానం కూడా గెలవకుండా ఓడిపోతారని శాపించారు ఈ కార్యక్రమం లో శివశంకర్ కొమ్ము పరుశురాం మద్దిలేటి మహేందర్ శ్రీనివాసులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# కుష్ఠు వ్యాధి నిర్ధారణకు ఇంటి ఇంటికి సర్వే

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి18:

మండల పరిధిలోని వెలికట్టే శివారు జగన తండలో కుష్టు వ్యాధి పైన జరుగుతున్న ఇంటి ఇంటి సర్వేను డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ నెల 11 వ తేదీ నుండి జరుగుతున్న కుష్ఠు వ్యాధి నిర్ధారణ కొరకు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులందరికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, తొర్రూర్ డివిజన్ పరిధిలో 77394 కుటుంబాలకు గాను ఇప్పటివరకు 43944 కుటుంబలను



పరిక్షించడం జరిగినదని అందులో 317 అనుమానిత కేసులను గుర్తించడం పరీక్షలు నిర్వహించ డం కూడా జరిగిందన్నారు. ఇందులో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్, నుతి కృష్ణ, స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**■ విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)

పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని సూపరింటెండెంట్ ఉమాదేవిని అడిగి తెలుసుకున్నారు.

## ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మౌలిక వసతులు కల్పించాలి

**- అదనపు కలెక్టర్ ఎం.నగేష్**

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఓటర్లకు అవసరమైన కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ యం. నగేష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సోమవారం గోపాల్ పేట మండలంలోని 262, 263, 264, 267 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో విద్యుత్ సౌకర్యం, తాగు నీరు, మరుగుదొడ్లు, పరిశు భ్రతతో పాటు పోలింగ్ రోజున నీడ కొరకు షామియానా వేయించే విధంగా చూసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. దివ్యాంగులకు ర్యాంప్ బాగుండాలని, పోలింగ్ రోజున అవసరం మేరకు చక్రాల కుర్చీలు, వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ బాలికల పాఠశాలలో జరుగుచున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.